www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 312 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,
'వనజీవి'గా ప్రసిద్ధి చెందిన సామాజికవేత్త, పద్మశ్రీ 2 లో..

- హిందూ సమాజమంతా ఏకమై మిమ్ముల్ని ఓడించడం తథ్యం
- ఎవరికి ఓటేయాలో మీ డివిజన్ ప్రజలను, ఫ్యామిలీని అడిగి నిర్ణయం తీసుకోండి
- రాజాసింగ్ బీజేపీ కట్టర్ కార్యకర్త
- హిందూ సమాజ సంఘటితం కోసం పోరాడే నాయకుడు
- మేమంతా ఒకటే... మా మధ్య విభేధాల్లేవ్
- పేదలకు ఇచ్చేది ముమ్మాటికీ మోదీ బియ్యమే
- రేషన్ కు కేంద్రం పైసలు అక్కర్లేదని లేఖ రాసే దమ్ముందా?
- ఎమ్మెల్యే రాజాసింగ్ తో కలిసి ఆకాశ్ పురి హనుమాన్ టెంపుల్ ను దర్శించుకున్న కేంద్ర మంత్రి
- రాజాసింగ్ తో కలిసి కొద్దిసేపు ముచ్చటించిన బండి సంజయ్

### జీహెచ్ ఎంసీ కార్పొరేటర్ లారా....

# ఎంఐఎంను గెలిపిస్తే మీ పని ఖతం



*బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లరా... మీరు మళ్లీ వచ్చేసారి కార్పొరేటర్లుగా గెలవాలనుకుంటున్నారు కదా? మీకు ఓట్లేసి గెలిపించేది హిందువులే తప్ప అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం నేతలు కాదనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఒకవేళ జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరు ఎంఐఎం అభ్యర్థికి ఓటేస్తే... హిందు సమాజమంతా ఒక్కటై మిమ్ముల్ని ఓడించడం తథ్యం అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని పేర్కొన్నారు. హిందూ ఏక్తా యాత్ర, హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ సమాజమంతా ఏ విధంగా ఏకమవుతుందో ఒక్కసారి గుర్తుంచుకుని ఓటేసే ముందు ఆలోచించుకోవాలని సూచించారు. ఓటేసే ముందు కార్పొరేటర్లంతా తమ తమ డివిజన్ ప్రజలతోపాటు కుటుంబ సభ్యుల మనోభావాలను తెలుసుకుని ఓటేయాలని కోరారు.*



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గంలోని ఆకాశ్ పురి హనుమాన్ ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు.
ఆకాశ్ పురి హనుమాన్ టెంపుల్ పవర్ ఫుల్ ఆలయం. గతంలో ఇక్కడికి వచ్చిన. ఇప్పుడు వచ్చిన. ఇక్కడికి వస్తే నా వెంట్రుకలు నిక్కబొడుస్తున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా ఇక్కడికి రావడం జరిగింది. హిందూ సమాజ సంఘటిత శక్తిని ప్రదర్శించేలా చరిత్ర సృష్టించే రాజాసింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో గొప్ప ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఈరోజు పండుగ వాతావరణంలో హనుమాన్ ర్యాలీ నిర్వహిస్తారు. సంఘ విద్రోహ శక్తుల నుండి కాపాడే దైవం హనుమంతుడు. మీ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.

**బీజేపీ ఎంపీ అనే ఓ బ్రోకర్ ద్వారా హెచ్ సీయూ భూముల అమ్మేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ....**
కేటీఆర్ కు నిజంగా దమ్ముంటే, ఆధారాలుంటే ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టొచ్చు కదా. దమ్ముంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతికి సంబంధించిన ఆధారాలు ఎందుకు బయటపెట్టలేదు? ఎందుకంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటే.
**బండి సంజయ్ రక్షకుడన్న మాటలను మీడియా ప్రస్తావించగా...**
కేటీఆర్ కు కళ్లు దొబ్బినయ్. రేవంత్ రెడ్డి సర్కార్ పై పోరాడుతున్నది బీజేపీయే కదా? 6 గ్యారంటీలపై అడుగడుగునా నిలదీస్తోంది మేమే కదా? హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది మేమే కదా? అసెంబ్లీలో బీఆర్ఎస్ ఏనాడైనా 6 గ్యారంటీలపై కొట్లాడిందా? .. వాకౌట్ చేసిందా?... ప్రతిరోజు 6 గ్యారంటీల హామీల ఎగవేతపై కాంగ్రెస్ ను నిలదీస్తోంది నేనే. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ.2500లు, విద్యార్థులకు 2 లో..

## గావ్/బస్తీ చలో కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప



**నారాయణఖేడ్ వెలుతురు ఏప్రిల్ 12:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు , కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారి పిలుపు మేరకు గావ్/ బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప స్వచ్ఛతా అభియాన్ నిర్వహించారు. పట్టణ శివారులోని సత్యనారాయణ మందిరం లో సంగప్ప స్వచ్ఛతా అభియాన్ నిర్వహించి ఆలయం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం ఆలయ ట్రస్టీ గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్, ప్రధా కార్యదర్శి సగనాకర్, సాయేందర్, దర్జీ అశోక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ లో చేరిన మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షుడు జయంత్ చౌదరి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ తెలంగాణ, మహారాష్ట్ర ఇంచార్జ్‌గా కపిలవాయి దిలీప్ కుమార్‌ను నియమించిన పార్టీ అధ్యక్షుడు జయంత్ చౌదరి.

## వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల గ్రీన్ సిగ్నల్


2 లో..

## ఉమ్మడి వరంగల్ అభివృద్ధి పై సమీక్ష

- మంత్రి సీతక్క



**వెలుతురు, వరంగల్ జిల్లా, ఏప్రిల్ 12:**
హనుమకొండ కలెక్టరేట్‌లో శనివారం నాడు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమీక్షసమావేశం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా లోని రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, తాగునీటి పనులపై స్పష్టమైన ఆదేశాలను మంత్రి సీతక్క ప్రకటించారు,నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు మంత్రి సీతక్క సూచనలను అందించారు,ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల్లో అధికారులు– జిల్లా ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి విజ్ఞప్తి చేశారు, అలాగే ప్రభుత్వం తరపున జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీ బాలరామ్ నాయక్ తో పాటు జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ 2 లో..

## హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఆదిలాబాద్ లోని సంజయ్ నగర్. బుక్తాపూర్. రవీంద్ర నగర్ పోలీస్ కాలనీ కొలిపూర తదితర కాలనీలో గల శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు 2 లో..


## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

- సంతాపం తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్


2 లో..

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**ముంబై, ఏప్రిల్12( వెలుతురు):**
ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి 2 లో..

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

- ప్రథమంలో 70.. ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 85శాతం.. సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల




**అమరావతి,ఏప్రిల్12( వెలుతురు):**
ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ 2 లో..



## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు వనజీవి రామయ్య ని సీఎం కొనియాడారు.సామాన్య వ్యక్తిగా మొక్కలు నాటడం ద్వారా సమాజాన్ని స్ఫూర్తివంతం చేసిన రామయ్య మరణం సమాజానికి తీరని లోటని, వారు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మొక్కలు నాటే ఉద్యమంలో రామయ్య వెన్నంటి నడిచిన వారి సతీమణి జానమ్మకు , ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా కోటి మొక్కలను నాటి ప్రకృతి ప్రేమికుడిగా పేరు తెచ్చుకున్న వనజీవి రామయ్య కు కేంద్ర ప్రభుత్వం 2017 లో పద్మశ్రీ అవార్డు తో సత్కరించింది, అయితే రామయ్య ఖమ్మం జిల్లా రూరల్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు, గత ప్రభుత్వ హయాంలో ఆయనను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించారు, అయితే ఆయన ప్రకృతి కి చేసిన సేవలకు గాను గుర్తింపు గా రాష్ట్ర ప్రభుత్వం 6 వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశా ల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చారు,

## వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల గ్రీన్ సిగ్నల్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 12:**
బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ కు పోలీసుల అనుమతి ఇవ్వడంతో సభ విజయవంతం కోసం పార్టీ నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు, అయితే ముందు బీఆర్ ఎస్ సభకు పోలీసులు అనుమతించకపోవడంతో హైకోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు దీంతో కోర్టు అనుమతి రాక ముందే రాష్ట్ర ప్రభుత్వం సభకు అనుమతి ఇచ్చింది, అయితే బీఆర్ ఎస్ పార్టీ సభ నిర్వహణ విషయంలో కేసు కోర్టులో ఉండగా సభకు అనుమతిచ్చిన పోలీసులు ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది,అందుకు అనుగుణంగా సభ ఏర్పాట్లు కూడా బీఆర్ ఎస్ పార్టీ నాయకులు చేపట్టారు ,పోలీసుల అనుమతితో కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసిన బీఆర్ఎస్ నాయకులు,కాగా ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ 3 వేల ఆర్టీసీ బస్సులను సభకు పార్టీ కార్యకర్తలు తరలించడానికి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను కలిసి 7 కోట్ల రూపాయల చెక్కు అందజేసింది,

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ−÷−వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

### శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷−ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానంలో ఉంటామని ఆయన అన్నారు.

## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్12( వెలుతురు):**
పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని స్వామివారి పల్లకి మోశారు. జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గతిక క్రాంతి కుమార్ దశరథ్ పటేల్ ముకుందరావు సాయి. లాలమున్న జోగురవి తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ ఎంసీ కార్పొరేటర్ లారా.... ఎంఐఎంను గెలిపిస్తే మీ పని ఖతం

- కేటీఆర్...హెచ్ సీయూ భూముల బ్రోకర్ ఎవరో, అవినీతిసహా ఆధారాలు బయటపెట్టే దమ్ములేదా?
- హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు వెళ్లింది ఏబీవీపీ, బీజేపీ నాయకులే
- ప్రెస్ మీట్లు తప్ప బీఆర్ఎస్ చేసిన పోరాటాలేమిటి?
- 6 గ్యారంటీలపై అసెంబ్లీలో కొట్లాడలేని అసమర్థ పార్టీ బీఆర్ఎస్
- రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయిట్ మెంట్ ఇవ్వడం లేదు
- రాహుల్ మెప్పుకోసమే మోదీపై సీఎం అడ్డగోలు ఆరోపణలు
- బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

రూ.5 లక్షల భరోసా కార్డు, 2 లక్షల ఉద్యోగాలపై నిరంతరం మాట్లాడింది, పోరాడింది బీజేపీయే.. కానీ మీరేనాడైనా పోరాడారా? అంతెందుకు హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది ఏబీవీపీ కార్యకర్తలే. మీరు ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప పోరాడారా? అయినా నేను అడుగుతున్నా... మీడియా వాళ్లను పట్టుకుని కేటీఆర్ "వాడెవడో పేపరోడు, వీడెవడో టీవోడు' ఆ బీజేపోడు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతుంటే జర్నలిస్టులు స్పందించరా? కేటీఆర్ ను ప్రజలు ఓడగొట్టినా ఇంకా అహంకారం తగ్గలేదు. కేసీఆరే ఇంకా అధికారంలో ఉన్నడని అనుకుంటున్నడేమో.. ఆయన అహంకారం దించుతం.

**రేవంత్ రెడ్డి మోదీపై చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా....**
రేవంత్ రెడ్డిగారికి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వలేదు. ఆయన మెప్పు పొందేందుకు మోదీపై ఇష్టానుసారం మాట్లాడుతున్నడు. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే మోదీపై అడ్డగోలుగా మాట్లాడితే ఏమైంది?... అభివృద్ధికి సహకరిస్తానని కేంద్రం చెప్పినా వినకుండా అన్యాయం చేసిండు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథాలో నడుస్తోంది. ఆ పార్టీకి కూడా ఆదే గతి పడుతుంది.

**హెచ్ సీయూ భూములపై అడిగిన ప్రశ్నకు...**
ఈ అంశం కోర్టులో ఉంది. ఈ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మనీయబోం. కోర్టులపై మాకు పూర్తి నమ్మకం ఉంది.

**రేషన్ బియ్యం కాంగ్రెస్ ఘనతేనని, సన్నబియ్యం ఇస్తోంది రేవంత్ ప్రభుత్వానిదేనని ఆ పార్టీ చెబుతోంది కదా? అని అడిగిన ప్రశ్నకు...**
రేషన్ ద్వారా అమ్మే బియ్యంలో ఒక్క కిలోకు రూ.37లు ఇస్తోంది కేంద్రమే కదా? ఆ మాట సంబంధిత మంత్రి కూడా ఒప్పుకున్నారు కదా? మరి కాంగ్రెస్ బియ్యం ఎట్లా అయితయ్. కాంగ్రెస్ ఎన్ని చెప్పినా... రేషన్ షాపులో ఇచ్చేది మోదీ బియ్యమే తప్ప రేవంత్ రెడ్డి బియ్యం, ఉత్తమ్ బియ్యం, కాంగ్రెస్ బియ్యం అని చెప్పడం లేదు. ఎందుకంటే ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు బియ్యం కోసం కేంద్రం ఖర్చు చేస్తోంది. ఒకవేళ రేషన్ బియ్యానికి సంబంధించి కేంద్ర నిధులు అక్కర్లేదని అనుకుంటే దమ్ముంటే కేంద్రానికి లేఖ రాయాలి. "మీ బియ్యం మాకు అవసరం లేదు. అందుకోసం కేంద్రం పైసలియ్యాల్సిన అవసరం లేదు. ఆ బియ్యానికి అయ్యే పైసలన్నీ మేమే భరిస్తాం. ఖర్చు పెడతాం" అని కేంద్రానికి లేఖ రాసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి.

**బీజేపీతో రాజాసింగ్ కు విభేదాలున్నాయంటూ వస్తున్న వార్తలపై అడిగిన ప్రశ్నకు....**
రాజాసింగ్ బీజేపీ సీనియర్ నేత. వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తున్న నాయకుడు. 2018లో మా ఏకైక ఎమ్మెల్యే. సమాజ ధర్మం, బీజేపీ సిద్ధాంతాల కోసం పనిచేసే కట్టర్ కార్యకర్త రాజాసింగ్. హిందుత్వం కోసం నిరంతరం పోరాడే నాయకుడు. ఆయనతో ఎలాంటి విబేధాల్లేవు. బీజేపీలో అందరం కలిసే ఉంటున్నాం.

**బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనీయబోమంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ...**
ఇప్పటికే మేం తెలంగాణలో 50 శాతానికిపైగా ప్రాంతాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నాం. 3 ఎమ్మెల్సీలు మావే. ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలుస్తోంది కూడా బీజేపీయే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీలు అభ్యర్థులనే నిలబెట్టకపోవడమే నిదర్శం కదా? ఇంకా ఆయన అడుగుపెట్టనిచ్చేదేముంది?

**జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉన్న బలమేంది? గెలుస్తుందనే నమ్మకం ఉందా? అని అడిగిన ప్రశ్నకు....**
మా బలమేందో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే తేలిపోయింది. మాకు బలం ఉంది కాబట్టే మొన్న 2 ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచినం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు బలం లేదు కాబట్టే పోటీ చేయడానికి కూడా అభ్యర్థులే దొరకడం లేదు. ఎవరికి బలముందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?
ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఒకటే కోరుతున్నా....మీ గుండెపై చేయి వేసుకుని మీ కుటుంబ సభ్యులను అడగండి. ఎంఐఎం పార్టీకి ఓటేయమని అడగండి. మీరంతా మళ్లీ వచ్చేసారి కార్పొరేటర్లుగా గెలవాలనుకుంటున్నారు కదా? మరి మీకు హిందువుల ఓట్లు వద్దా? అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం నేతలు మిమ్మల్ని గెలిపిస్తారనుకుంటున్నారా? లేక రేవంత్ రెడ్డి, కేటీఆర్ గెలిపిస్తారనుకుంటున్నారా? మిమ్మల్ని గెలిపించేది హిందువులే కదా? ఒకవేళ పొరపాటున ఎంఐఎం అభ్యర్థికి ఓటేస్తే హిందు సమాజం క్షమించదు. హిందూ ఏక్తా యాత్ర, హనుమాన్ జయంతి, వినాయక చవితి సందర్భంగా హిందూ సమాజమంతా ఎట్లా ఏకమైతదో మీకు తెలుసు కదా? పొరపాటున మీరు ఎంఐఎంను గెలిపిస్తే హిందువులంతా ఒక్కటై మిమ్మల్ని ఓడించడం తథ్యం. ఈ విషయాన్ని ఆలోచించండి ఎవరికి ఓటేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా...

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)
ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## డిజిటల్ పేమెంట్స్‌కు అంతరాయం

- సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హౌటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా.. ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు– సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు– తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ఎ÷−లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా – రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు

- వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు
- వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే



కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు−ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

## సున్నా నుండి సన్న బియ్యం దాకా దేశ స్థితిని.., గతిని మార్చింది కాంగ్రెస్ పార్టీయే.

- స్వరాష్ట్రం నుండి సురాష్ట్రం దాకా కాంగ్రెస్ ప్రభుత్వందే కృషి.
- 2014 మనకి తెలంగాణ వచ్చింది కాంగ్రెస్ పార్టీ వల్లనే...
- నేడు మన తెలంగాణలో సురాష్ట పాలన అందుతున్నది.



**వరంగల్ వెలుతురు ఏప్రిల్ 12:**
వరంగల్ నగరం బల్దియా పరిధిలోని 12 డివిజన్ దేశాయిపేటలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనం చేసిన రాష్ట్ర అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే.

## అపేరల్ పార్క్ లో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేసిన మంత్రులు తుమ్మల, దుద్దిళ్ల, పొన్నం





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 12:**
ఆపేరల్ పార్క్ టెక్స్ పోర్ట్ యూనిట్ పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలను రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు అందజేశారు, ఈ అపెరల్ పార్క్ టెక్స్ టైల్ లో శిక్షణ పొందిన మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ మ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ,ఇతర ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు.శిక్షణ పొందిన మహిళలలు పాల్గొన్నారు,

## కోకాపేట్ లో ఆశ న్యూరో క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం

- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 12:**
కోకాపేట లో(ANC )ఆశన్యూరో మాడ్యులేషన్ క్లినిక్ ను శని వారం నాడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి ,సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తదితరులు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు, మానవ సేవయై మాధవ సేవ అన్న నినాదంతో ముందుకు సాగాలని ఏ ఎన్ సీ సంస్థ కు మంత్రి సూచించారు ,ఆశన్యూరో మాడ్యులేషన్ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ కుమార్తె అల్లం భావన కి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు,

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

- బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. 18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది.

# WAM! హైదరాబాద్ - భారత యువకుల సృజనాత్మక శక్తిని అనిమే, మాంగా, వెబ్టూన్లు మరియు కాస్ప్లేల ద్వారా వెలికి తీయడం




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
హైదరాబాద్ నగరం ఏప్రిల్ 12న సృజనాత్మకత మరియు యువశక్తితో ఉవ్వెత్తున లేచింది, ఎందుకంటే నగరం WAM! (WAVES Anime & Manga Contest) ప్రాంతీయ ఎడిషన్కు ఆతిథ్యం ఇచ్చింది.
ఈ కార్యక్రమం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) లో నిర్వహించబడింది, ఇది మీడియా & ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (MEAI) ఆధ్వర్యంలో మరియు తెలంగాణ VFX, యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (TVAGA) సహ-ఆయోజకత్వంలో జరిగింది.
ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చి తళుక్కుమన్న యువ ప్రతిభావంతులను - అనిమే, మాంగా, వెబ్టూన్లు, మరియు కాస్ప్లే వంటి రంగాలలో ఒకే వేదికపైకి తీసుకువచ్చింది.
గౌరవనీయ జ్యూరీ సభ్యులు:
శ్రీ మనోజ్ మిశ్రా, సీఈఓ, పవర్కిడ్స్ ఎంటర్టైన్మెంట్
శ్రీమతి రాజేశ్వరి రాయ్, కంటెంట్ హెడ్ (చిల్డ్రన్స్ క్లస్టర్), రామోజీ గ్రూప్
శ్రీ భరత్ లక్ష్మీపతి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, గ్రీన్ గోల్డ్
శ్రీ బి.పి. ఆచార్య, ఐఏఎస్
శ్రీ వి. సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (అధోక్) / కోఆర్డినేటర్, Dept. of Animation, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, జ్ఞాఫా
శ్రీ రాహుల్ రెడ్డి, కాస్ప్లే జ్యూరీ
ముఖ్య అతిథి: శ్రీ శ్రీకాంత్ సిన్హా, సీఈఓ, టాస్క్
విజేతలు:
కాస్ప్లే
విజేత: సత్య
రన్నర్-అప్: భరత్
రెండో రన్నర్-అప్: తరుణ్ ఆర్
మాంగా (విద్యార్థి)
విజేత: సాక్షి శిరాళి
మాంగా (ప్రొఫెషనల్)
విజేత: వంశీ బండారు
అనిమే (ప్రొఫెషనల్)
విజేతలు: ప్రేమానంద్, సాయి చరణ్, ఎం సాయి సుదీప్
బహుమతులు & గుర్తింపు:
రాష్ట్ర స్థాయి విజేతలకు ఇవ్వబడినవి:
WACOM పెన్ టాబ్లెట్లు
Faber-Castell కళా గుడ్స్
అధికారిక TRIO మెర్చండైజ్
నగదు బహుమతులు
జాతీయ స్థాయి WAM! విజేతలు:
Anime Japan 2026 (టోక్యో)లో పాల్గొనడానికి పూర్తిగా ఖర్చు భరించే ప్రయాణ అవకాశాన్ని పొందుతారు. ఇది ప్రపంచంలోని అతిపెద్ద అనిమే ఈవెంట్లలో ఒకటి.
అదనపు అవకాశాలు:
విజేత అనిమే పైలట్లు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ భాషలలో Gulmohar మీడియా ద్వారా డబ్బింగ్ చేయబడతాయి - అంతర్జాతీయ స్థాయిలో చూపించే అవకాశం.
విజేత వెబ్టూన్లు Toonsutra ద్వారా ప్రచురించబడతాయి - ఇది ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ పాఠకులను చేరుతుంది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు.



బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు.
తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

## కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం

## విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు÷-లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు-కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర



- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బంద్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**
గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

## సంపాదకీయం..

# ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంత రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు
- దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి

**కాకినాడ,ఏప్రిల్12( వెలుతురు):**



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు- లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండించారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ-గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ-గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది. కానీ దళారులు రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదు. కోతలు కోసిన తర్వాత తేమ శాతం ఎక్కువగా చూపించి రూ.1000కే అడుగుతున్నారని పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రైతులు చెబుతున్నారు. బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను అందుబాటు-లోకి తీసుకొచ్చి నిబంధనలను సడలించి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఇంకా సేకరించడం లేదని రైతులు వాపోతున్నారు. సాధారణ రకం మద్దతు ధర ప్రకారం (75 కిలోలు) రూ.1,740 అని చెబుతున్నారు. ప్రయివేటు వ్యాపారులకు రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చింది. ఒక్కో బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలు సడలించి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు- వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. తేమ శాతం పేరుతో వారు తక్కువ ధర చెల్లిస్తున్నారు. వాతావరణ మార్పులు, ధాన్యం దాచుకునే వీలు లేకపోవడంతో తక్కువ రేటుకే అమ్ముకోవాల్సి వస్తోంది.

# అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

- దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు
- సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం

**నిజామాబాద్,ఏప్రిల్12( వెలుతురు):**



తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మొక్కలే శ్వాసగా...మొక్కలే ఆశగా జీవించిన

- వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి
- కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు

**ఖమ్మం,ఏప్రిల్12( వెలుతురు):**

మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు.



ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

## కర్మంఘాట్ హనుమాన్ ఆలయం లో పూజలు చేసిన ఎంఎల్ సీ కవిత, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లు



**వెలుతురు, ఎల్ బి నగర్, ఏప్రిల్ 12:**
హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నాడు ఎల్ బి నగర్ నియోజక వర్గంలోని కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలను బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్థానిక ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లు నిర్వహించారు, అనంతరం జరిగిన ర్యాలీ లో వారు పాల్గొన్నారు , ఈ సందర్భంగా భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## తెలుగు భాషకు పట్టాభిషేకం



**రంగారెడ్డి జిల్లా వెలుతురు 12:**
కార్యక్రమ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ చిలుకూరు బాలాజీ ఆలయం, స్వామి వారి సమక్షంలో తెలుగు భాషా చైతన్య సమితి వారి " తెలుగు భాషకి పట్టాభిషేకం" ( తేదీ మే 8న నిర్వహించే మహా సమ్మేళనం ) పోస్టర్ ను దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారి కర కమలముల మీదుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బడే సాబ్ సమక్షంలో ఆవిష్కరించ బడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి,విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపకురాలు రాధా కుసుమ, ప్రముఖ సంఘ సేవకురాలు అంజనీ కుమారి, ప్రముఖ వక్త గంటా మనోహర్ రెడ్డి, గోల్కొండ సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా .ఎ.చంద్ర ప్రకాశ రెడ్డి , గిరిజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## బలానికి, ధైర్యానికి ప్రతిరూపం.. హనుమాన్..

- జిల్లా గణేష్ నేత..



**కూకట్ పల్లి ఏప్రిల్ 12 వెలుతురు:**
శ్రీరాముడి నమ్మినబంటు హనుమంతుడు బలానికి, ధైర్యానికి ప్రతిరూపం అని సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అన్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని యువకుల ఆహ్వానం మేరకు ఎన్ టి ఆర్ నగర్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన హనుమాన్ ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ హనుమ వంటి ధైర్యం, ఉన్నత శీలం, నా అనుకున్న వాళ్ళ కోసం దేనికైనా వెనుకాడక పోవడం వంటి లక్షణాలు రావాలని ఆకాంక్షించారు. హనుమా అంటే వస్తాడో లేదో కానీ జై శ్రీరామ్ అంటే మాత్రం తప్పకుండా మన అందరిపై హనుమాన్ ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగరాజు, రగు, సూరి, శ్రీనాథ్, పవన్, రమేష్, మహేష్, కిరణ్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ పాత్రికేయులు నాగరాజు మృతి...



**కూకట్ పల్లి ఏప్రిల్ 12 వెలుతురు:**
వివిధ పత్రికలలో పలు టీవీ ఛానల్ లలో పాత్రికేయునిగా పని చేసిన సీనియర్ జర్నలిస్టు నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ పలు మీడియా సంస్థల్లో పనిచేశారు. గత నెల రోజుల క్రితం లివర్ కు సంబంధించిన వ్యాధితో కూకట్పల్లిలోని రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స కోసం నాగరాజు చేరడం జరిగింది. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన నాగరాజు నెల రోజులపాటు చికిత్స పొందుతూ చివరకు శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ రావు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, తదితరులు తీవ్ర త్రిగ్భాంతిని తెలియజేశారు.

## లక్ష తమలపాకుల పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

**కూకట్ పల్లి ఏప్రిల్ 12 వెలుతురు:**
హనుమాన్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి ఆలయంలో లక్ష తమలపాకుల అర్చన పూజ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## డప్పు కళాకారులకు ఉచితంగా వి ఆర్ వన్ ఫౌండేషన్ ద్వారా డప్పులు పంపిణీ

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 12:**
నేటి కాలంలో డప్పుకున్న ప్రాధాన్యత తగ్గలేదని వి ఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పరగూడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం భవనం వద్ద ఉప్పరగూడ MRPS నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ సమక్షంలో గ్రామంలో గల డప్పుకు కళాకారులకు ఉచితంగా వి ఆర్ వన్ ఫౌండేషన్ ద్వారా డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ తన సొంత గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు వచ్చిన వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కంబాలా పల్లి భాస్కర్ గారుమాట్లాడారు మాజీ సర్పంచులు బోడ కృష్ణ . బండిమీద కృష్ణ అనంతరం గ్రామంలో MRPS



నాయకులు నరాల మల్లేష్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు నర్కుడి మహేందర్ మాదిగ జేఏసీ అధ్యక్షుడు నరాల చంద్రపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల , కాంగ్రెస్ నాయకులు మదుపు వెంకటేష్ బోస్ పల్లి అరుణ్ కుమార్, యువకులు చింతపట్ల యాదగిరి నరాల రఘు బోసుపల్లి నర్సింహా నలోల నర్సింహా .నల్లోల వినయ్ కుమార్, బుగ్గ రాములు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12**
మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆముద రమేష్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, లవణం రాము, బాలగోని శివ, ఎండి అజాజ్, జాల అమరేందర్ రెడ్డి,



లవణం ఉపేందర్, ఎండి మోసబ్, చెరుకు ఉపేందర్, కుక్కు సాయి గణేష్, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## అటల్ జి శత జయంతి ఉత్సవాల





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12**
అటల్ జి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా కోమ్మాయిగూడెం గాం చలో గర్ చలో కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు బూత్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగర కంటి మొగులయ్య మాట్లాడుతూ, ఈనెల 13 నుండి 25 వ తారీకు వరకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈనెల 13న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు శుద్ధిచేసి అలంకరణ చేయాలని కోరారు. అదే విధంగా ఏప్రిల్ 14 అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈనెల 25 వరకు అన్ని జిల్లాలలో సమ్మేళనాలను నిర్వహించనున్నట్లు తెలియజేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు బెల్లి లింగస్వామి, మరియు రేపాక లింగస్వామి, బోయపల్లి ప్రవీణ్, కంచి రమేష్, బాణాల దామోదర్ రెడ్డి, ముగ్గు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

● గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12**
యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అనే నినాదంతో 350 కిలోమీటర్లు 60 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.శనివారం రామన్నపేట పట్టణ కేంద్రంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో, అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండంగా గడుపుతూ,



ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని, వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న యువత పరిస్థితి మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది. తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదని, వారు అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.వీరితోపాటు మండల అధ్యక్షులు శానగొండ రాము, గంటెపాక శివ, గునుగంటి మల్లేష్, జెల్లల మల్లేష్, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 12 .**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని కల్పన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, మన్య సూక్తాభిషేకం, చందన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి,సుధాకర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం డోలాహరణం నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు గున్నాల నర్సింలు ఆధ్వర్యంలో కొనసాగించారు. పూజా కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ దంపతులు,శంకర్ సెట్, వివేకానంద,చిప్ప అనంతం, గుడ్డెటి శ్రీనివాస్, సంగారెడ్డి పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు బాయిని శ్రీనివాస్,సోమ సిద్ధు,గాజుల జ్ఞానేశ్వర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 12 వెలుతురు:**
హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హనుమాన్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్న బీజేపీ కార్పొరేటర్లు



**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 12:**
కర్మన్ ఘాట్ వీరహనుమాన్ విజయయాత్ర లో కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శని వారం నాడు కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి నిర్వహించిన వీరహనుమాన్ విజయయాత్ర లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి ,కొప్పుల నరసింహ రెడ్డి లు వివిధ డివిజన్ల బీజేపీ కార్పొరేటర్లు,మరియు అధిక సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు,

## ఘనంగా చోటా స్కూల్ వార్షికోత్సవం




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 12 :**
పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లో చోటా పాఠశాల వార్షికోత్సవం ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి స్థానిక మాజీ 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు -అరుణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో, నాట్యలతో అలరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని, తల్లితండ్రులకు పేరు గాంచే విధంగా ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు .

## నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 12 :**
పట్టణ కేంద్రంలో, నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతిని, ఎండి హన్ను బాయ్ ఆధ్వర్యంలో శనివారం రోజున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్, సిలివేరు నరసింహ, ఎస్ డి వహీదుద్దీన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి విజయోత్సవ ఊరేగింపు ర్యాలీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 12 :**
మున్సిపాలిటీ పరిధిలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విజయోత్సవ ఊరేగింపు ర్యాలీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు పూజ అనంతరము ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయోత్సవ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పాటి మీద ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంద గళ్ళ నాగరాజ్ గౌడ్, కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, ముగుదాల రమేష్ గౌడ్, రామాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, గంగారాములు కంచరకుంట రామ్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, రామ్ శెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్





**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 12:**
సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛ కు భంగం కలిగించే రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజున జాతీయ సమితి పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో కామన్ చౌరస్తా లో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మంద బలంతో పార్లమెంట్ ఉభయ సభల్లో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి ఆమోదం తెలిపిందని హెద్దేవ చేశారు. సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా సవరణ చట్టాన్ని తెచ్చారని, దీనివల్ల మైనార్టీ సమాజం యొక్క స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ టిడిపి, జేడియు పార్టీల సహకారంతో ఓటింగ్ ద్వారా చట్టాన్ని ఆమోదం చేసుకోవడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీలను అభివృద్ధి కాకుండా చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని పార్లమెంటుకు తీసుకొచ్చిందన్నారు. నిజాం కాలంలో తెచ్చిన వక్ఫ్ బోర్డు ను ఇప్పుడు బీజేపీ వారి సైద్ధాంతిక ఆలోచనలకు అనుగుణంగా సవరణ చట్టాన్ని తెచ్చి తద్వారా ఇక నుండి ఇతర మతస్తులు సహాయం చేయకుండా ఈ చట్టంలో ఉందని, హిందువులు కానీ ఇతర మతస్తులు గాని బోర్డుకు ఆర్థికంగా సహాయం చేయాలంటే వారు కూడా మతం మారాలని అలా అయితేనే సహాయాలు చేయాలని ఈ చట్టంలో ఉందని తెలిపారు.వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం తీసుకురావడం సరైన పద్ధతి కాదని వక్ఫ్ మైనార్టీల హక్కు అని దీనిపై ప్రభుత్వ నియంత్రణ తగదని అన్నారు. కేంద్ర పునరాలోచన చేసుకొని కోట్లాది మంది మైనార్టీల ఆత్మ గౌరవ సమస్యగా భావించి వెంటనే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం బిల్లును ఉపసంహరించుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, కిన్నెర మల్లక్క నాయకులు సత్యం, కూన రవి,యం ఏ బేబీ, ఆశీనా ఖాన్, సఫిన్ సుల్తానా, సాహిమ్ బేగం, రజియా, కాజామియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ యువకుడు మృతి



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12:**
రోడ్డు ప్రమాదంలో గాయపడి సంగారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన శనివారం కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రంగంపేట గ్రామానికి చెందిన హెూసన్న గారి రంజిత్ కుమార్(20) తండ్రి యాదయ్య బైక్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 6న కోనాపూర్ నుండి రంగంపేటకు వస్తుండగా బోయిని సిద్దయ్య పొలం వద్ద రోడ్డు పక్కన స్తంభానికి ఢీ కొట్టి పొలంలో పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి డాక్టర్ సలహా మేరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి సంగారెడ్డి లోని బాలాజీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మళ్లీ అక్కడి నుండి ఈ నెల 10న గాంధీ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయంత్రం మరణించాడు. మృతుని తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12:**
మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంలో బస్టాండ్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయంలో హనుమంతుని విగ్రహానికి చెందిన లేపనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాషాయ జెండాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జూలకంటి సంగమేశ్వర్ మాట్లాడుతూ హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి, రాజు రెడ్డి, బొజ్జ వెంకటరమణ, సిద్ధిరాములు, తమ్మలి సంతోష్, వై భూమయ్య, వై కృష్ణ, చౌరి గారి సంతోష్, భాస్కర్, పాండురంగ చారి, సంజీవులు, పార్తి గారి కృష్ణ , శ్రీధర్, చంద్రశేఖర్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ మీటింగ్ కు పిలుపునిస్తూ ఎమ్మెల్యే వాల్ రైటింగ్




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12:**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పిలుపునిస్తున్నారు. ఇందులో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వదస్తూరితో గోడపై వాల్ రైటింగ్ వేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కొల్చారం మండల పరిధిలో పర్యటించారు. శుక్రవారం సాయంత్రం రంగంపేట నుండి సంగాయి పేటకు వెళుతుండగా జోగిపేట- మెదక్ రోడ్డు పక్కన ఓ గోడపై పేయింటర్ బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ వాల్ రైటింగ్ వేస్తూ కనిపించాడు. అది గమనించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కారు దిగి అక్కడికి వెళ్లారు. పెయింటర్ బార్డర్ గీసి తెల్ల రంగు వేసి సిద్దంగా ఉంచిన గోడపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వయంగా పెయింటింగ్ బ్రష్ చేత పట్టుకుని స్వదస్తూరితో తెలుగులో 'కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి', 'ఛలో వరంగల్' అనే నినాదాలు రాశారు.

# దత్తగిరిలో హనుమాన్ జయంతి వేడుకలు

- స్వామివారికి డోలారోహణం



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఝరాసంగం దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం పౌర్ణమి, శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్రమంలో ఉదయం నిత్య పూజలు నిర్వహించిన అనంతరం ఆకు పూజ, చందన పూజ, అనంతరం పంచ వృక్షాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో స్వామివారి డోలారోహణం నిర్వహించారు. ఆశ్రమానికి చెందిన పలువురు మహిళా భక్తులు పాడిన పాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు మాతృశ్రీ అనసూయ మాత, శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, నందిని గిరి మాత, అర్చకులు శ్రీపాద స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీ రామయ్య మృతికి బీసీ సంక్షేమ సంఘం ప్రగాఢ సంతాపం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**



పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మృతిచెందడం చాలా బాధాకరమని అతని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని బీసీ సంక్షేమ సంఘం ద్వారా తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఉదయాన్నే లేవగానే ఒక చెడు వార్త వినాల్సి రావడం చాలా బాధాకరమని అన్నారు.కోటికి పైగా మొక్కలు నాటి రామయ్య సరికొత్త చరిత్ర సృష్టించారు.రామయ్య మరణంతో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు.

# హైకోర్టు తీర్పు బేకాతరు

- విధులు నిర్వహించకుండా ఆటంక పరుస్తున్న సొసైటీ పాలకవర్గం
- పట్టించుకోని అధికారులు
- వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఆవేదన



సత్యనారాయణ రెడ్డికి సీఈవోగా బాధ్యతలు అప్పగిస్తున్న జిల్లా సహకార అధికారి కరుణాకర్(ఫైల్)



సహకార సంగం కార్యాలయం తాళం వేసి ఉండడంతో ఆరుబయటే భోజనం చేస్తున్న సీఈవో సత్యనారాయణరెడ్డి


**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 12:**
హైకోర్టు తీర్పు ఇచ్చిన అధికారులు కనికరించడం లేదని, తన విధులు నిర్వహించకుండా సొసైటీ పాలకవర్గం ఇబ్బంది పెడుతున్నారు అంటూ సీఈఓ ఆవేదన చెందారు. మండల పరిధిలోని చిన్నగనాపూర్ గ్రామ వ్యవసాయ సహకార సంఘం సీఈఓ సత్యనారాయణరెడ్డి శుక్రవారం తాను పని చేసే కార్యాలయం బయట మధ్యాహ్న భోజనం చేసి నిరసన ప్రదర్శించారు. సీఈఓ సత్యనారాయణరెడ్డి కి, సొసైటీ పాలకవర్గానికి గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతుంది. ఖర్చు చేసిన నిధులకు సంబంధించి ఓచర్లు ఇవ్వాలని సీఈఓ అడగడంతో పాలకవర్గం ఆయనను ఎలాంటి నోటీసు లేకుండానే పక్కన పెట్టింది. అప్పటినుంచి ఆయన వెళ్లని కార్యాలయం లేదు... కలవని అధికారులు లేదు. అయినప్పటికీ న్యాయం జరగకపోవడంతో హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు జిల్లా కలెక్టర్ తో పాటు ఐదుగురు అధికారులకు నోటీసులు ఇస్తూ కారణం లేకుండా తొలగించడం ఏంటి.? తక్షణమే విధుల్లోకి తీసుకొని, 44 నెలల పెండింగ్ జీతం చెల్లించాలని ఆదేశాలిచ్చింది. గత సోమవారం జిల్లా సహకార అధికారి కరుణాకర్ చిన్నగంపూర్ సొసైటీ కి వచ్చి సత్యనారాయణ రెడ్డికి సీఈఓ గా బాధ్యతలు అప్పగించారు. మూడు రోజులపాటు సాఫీగా విధులు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డికి శుక్రవారం చుక్కెదురైంది. కార్యాలయానికి వేసిన తాళం తీయకుండా, సిబ్బంది తాళంచెవి దగ్గర పెట్టుకొని వెళ్లాడు. మధ్యాహ్నం వరకు వేచి చూసిన సీఈఓ కార్యాలయం బయటనే మధ్యాహ్న భోజనం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని సీఈవో సత్యనారాయణరెడ్డి వేడుకున్నారు.

# గంగ్వార్ గ్రామంలో డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవం

- ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్...
- ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి...
- మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్..



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని మోడీ బియ్యంగా బిజెపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండల్ గంగ్వార్ చౌరస్తా వద్ద ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దలు ,అంబేద్కర్ ఈ దేశం కోసం చేసిన త్యాగాలను వారి సేవలను గుర్తుచేశారు. అనంతరం జహీరాబాద్ లో ఎంపీ సురేష్ శెట్కార్ తో కలిసి వివేక్ మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనం కోసం రేవంత్ సర్కార్ వరి సాగు చేసిన రైతులకు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తూ.. రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తోందని గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక దళారులకు అమ్ముకున్నారని అన్నారు. బియ్యం అక్రమ రవాణాలోనూ ఆనాటి గులాబీ నేతలు రాష్ట్రాలు దాటించారని ఆరోపణలు గుప్పించారు. కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి చెల్లిస్తే కేవలం 12 పైసలు మాత్రమే రాష్ట్రానికి ఇస్తున్నారని.. అదే యూపీ ప్రభుత్వం రూపాయి చెల్లిస్తే ఏడు రూపాయలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. సన్న బియ్యం పథకంపై అసత్యాలు ప్రచారం చేయకుండా.. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమాన్ని కమలం, గులాబీ పార్టీ నేతలు గుర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు అస్మతబస్సుమ్, మాజీ టీజీఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హజ్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఎంపీ సురేష్ శెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
ముస్లిం సహోదరులు దైవంగా ఆరాధించే పవిత్ర స్థలం హాజ్ కి వెళ్తున్న సహోదరులకు ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, మాజీ మంత్రి డాక్టర్ ఎ చంద్రశేఖర్ లు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా జహీరాబాద్ లోని అరాఫత్ మస్జిద్ లో జరిగిన హజ్ శిక్షణ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడుతూ...మన రాష్ట్రం, రాష్ట్ర ప్రజలకు భగవంతుడు చల్లగా నూరేళ్ళు సుఖ శాంతులతో ఉంచాలని ప్రత్యేకమైన ప్రార్ధనలు నిర్వహించాలని హజ్ యాత్రికులతో కోరారు. అనంతరం హజ్ యాత్రకు వెళుతున్న వారికి శాలువాలతో సన్మానించి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొగుడంపల్లి అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ షాకిర్, మాజీ ఎంపీటీసీ అశోక్, కాంగ్రెస్ నాయకులు జె జె జవీద్, మొయిజ్ , ఇనాయత్, ఆయుబ్ తథిదురులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జిగా నియమితులైన శుక్లవర్ధన్ రెడ్డి

- నియామక పత్రాన్ని అందజేసిన ఎంపీ సురేష్ శెట్కార్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జిగా గంకటి శుక్లవర్ధన్ రెడ్డిని ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నియమించారు. ఈ విషయాన్ని ఆయన మీడియా సమక్షంలో అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి ప్రజలు క్యాంప్ ఆఫీస్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు. అందుకు గంకటి శుక్లవర్ధన్ రెడ్డి తమ సంప్రదింపుల ప్రధాన బాధ్యతను నిర్వర్తిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు అస్మతబస్సుమ్, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ఈనెల చివరి వరకు పొడిగించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లతో ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం ఈనెల 14న గడుస్తుందని దీనిని ఈ నెల చివరి వరకు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది యువత వివిధ కారణాలతో సర్వర్ డౌన్లోడ్ అనేక సాంకేతిక సమస్యలతో మరియు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా తహసిల్దార్ కార్యాలయాల్లో అలాగే లక్షల్లో పెండింగ్లో ఉన్నాయని దానికి తోడు వరుసగా సెలవులు ఆదివారం మరియు 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఉంది.కావున ఈ దరఖాస్తు పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి గారికి లేఖలో విజ్ఞప్తి చేసినట్లు లింగంగౌడ్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మహాత్మా జ్యోతిబాపూలే కు పుష్పార్పణ నిర్వహించిన జాజుల లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తు నేడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పూలే విగ్రహానికి పుష్పార్పణ నిర్వహించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బీసీల కులగనను చేపట్టి బీసీల ఐకాన్ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని హైదరాబాదులోని ఏర్పాటు చేస్తామని ప్రకటించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయం కోసం స్త్రీ విద్య కోసం పరితపించినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే ఆయన ఆశయాలను బీసీలు ముందుకు తీసుకెళ్లాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో 42 శాతం రాజకీయ , విద్యా ఉద్యోగాల్లో కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి నిర్ణయాలపై జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేసారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీలో విచ్చేస్తున్న భక్తుల అందరికీ ప్రసాదం, త్రాగునీరు జ్యూస్ లాంటివి అందించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:** శనివారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని వైఎంసీఏ చౌరస్తాలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో వెల్కం స్టేజ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీలో విచ్చేస్తున్న భక్తుల అందరికీ ప్రసాదం మరియు త్రాగునీరు జ్యూస్ లాంటివి అందించారు ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ డాన్స్ లు మరియు ఆటలతో అల్లరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి - గొంగిసునీత

**భువనగిరి,ఏప్రిల్12( వెలుతురు):** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేపట మండల కేంద్రంలో మాట్లాడుతూ... ఎలకుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు- తిరుమలేశ్, సెక్రటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్రగోకుల జస్వంత్, గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేశ్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేశ్, అబ్దుల్, ఆబిద్ పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది సగరపు ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన అమెరికాకు చెందిన కెంబిడ్జి డిజిటల్ యూనివర్సిటీ

- ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పీహెచ్ డీ పట్టా అందుకున్న సగరపు
- చట్టం, న్యాయం గురించి అధ్యాయనం చేయడమే చట్ట అధ్యయయం ఒక వ్యక్తికి చట్టం, న్యాయం గురించి లీగల్ స్టడీస్ అవగాహన కల్పిస్తుంది
- హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ప్రజా సంగ్రామం సంపాదకులు సగరపు ప్రసాద్



**న్యూఢిల్లీ, వెలుతురు ఏప్రిల్ 12 :** హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ప్రజా సంగ్రామం తెలుగు దినపత్రిక సంపాదకులు సగరపు ప్రసాద్ కు అమెరికాకు చెందిన కెంబిడ్జి డిజిటల్ యూనివర్సిటీ పీహెచ్ డీ(డాక్టరేట్) ప్రధానం చేసింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తనకు పీహెచ్ డీ పట్టాను బహుకరించినట్లు వివరించారు. చట్టం, న్యాయం, న్యాయ వ్యవస్థ లీగల్ స్టడీస్ పిహెచ్డి(హాన్స్) ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయం అనేది ఒక సమాజంలో ప్రజల ప్రవర్తనను నియంత్రించడానికి, రక్షించడానికి, న్యాయం అందించడానికి ఉపయోగించే నియమాలను సూచిస్తుందన్నారు. ఇది చట్టం, న్యాయం గురించి చదువుకోవడం లేదా ఏదైనా చేయడమే చట్ట అధ్యయమని అన్నారు. ఇది చట్టం యొక్క మూలాలు చరిత్ర, దాని యొక్క ప్రభావాలను అధ్యయనం చేయడాన్ని కలిగి ఉంటుందని అన్నారు. లీగల్ స్టడీస్ ఒక వ్యక్తికి చట్టం, న్యాయం గురించి అవగాహన కల్పిస్తుందన్నారు. చట్టం, న్యాయం గురించి మరింత తెలుసుకోవడానికి చట్టం, న్యాయంపై ఆధారపడి ఉన్న వివిధ వృత్తులు, పరిశోధన గురించి కూడా సహాయ పడుతుందని ఈ సందర్భంగా సగరపు ప్రసాద్ అన్నారు.

## ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే

- రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే ను శాలువతో సత్కరించిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 12:** ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, తదితర వాటిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆయనను శాలువతో సత్కరించారు అనంతరం పెండింగ్ ప్రాజెక్టులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే రైల్వే సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. అదనపు రైళ్లు పొడిగించడం పెండింగ్ లో ఉన్న పిట్ లైన్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే కృషితో రైల్వే శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. రైల్వే పిట్ లైన్ పనులు కొనసాగుతున్నాయని.. రెండు మూడు నెలలు పూర్తి అవుతాయని ఎంపీ నగేష్ తెలిపారు. రైల్వే డబల్ లైన్ సర్వే కోసం రైల్వే బోర్డు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ప్రధానంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిఆర్ఎమ్ కోరినట్లు ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. అదిలాబాద్ జిల్లా నుండి కొత్త రైలులను ప్రారంభించాలని అన్నారు. రైల్వే కు సంబంధించిన సమస్యలు సాధ్యమైనంత తొందరగా కొలిక్కి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు... వీరితోపాటు రఘుపతి గణేష్ ముకుందరావు శివ తదితరులు పాల్గొన్నారు.





## తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా నాగేంద్రన్

- కిషన్ రెడ్డి సమక్షంలో సజావుగా ఎన్నిక



**చెన్నై,ఏప్రిల్12( వెలుతురు):** భాజపా తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. అన్నామలై రాజీనామాతో పార్టీ కొత్త అధ్యక్షుడని ఎన్నుకుంది. అన్నా డిఎంకెతో పొత్తు కుదరిని దరిమిలా మరుసటి రోజే కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగడం గమనార్హం. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈమేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా, అన్నాడీఎంకేలు జట్టు-కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడీఎంకేలో ఉన్న ఆయన.. అనంతరం భాజపాలో చేరారు. 2020 జులై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ పాలన, ప్రజలతో మేమకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు-ఉండటంతో.. అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు- విశ్లేషకుల అంచనా. అన్నాడీఎంకే, భాజపాలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

- ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం

**హైదరాబాద్,ఏప్రిల్12( వెలుతురు):** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చుకున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## కంచ గచ్చి బౌలి భూముల పై కేటీఆర్ అసత్య ఆరోపణలు

- ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 12:** కంచ గచ్చిబౌలి భూములపై కల్వకుంట్ల తారక రామ రావు ( కేటీఆర్) మాట్లాడుతూ ఇది రూ.10 వేల కోట్లు కాజేసే స్కామ్ అని అంటున్నారనీ మీ లెక్కనే అందరూ స్కాములు చేస్తారనుకుంటే ఎలా కేటీఆర్ గారు..? అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు, కేటీఆర్ బేసిక్ ఇన్ఫర్మేషన్ లేకుండా మాట్లాడుతున్నారనీ అసలు ఐసీఐసీఐ బ్యాంకే చెప్పిందనీ తమ బ్యాంకు అలాంటి లోన్ ఇవ్వలేదని చెప్పిందన్నారు . ప్రభుత్వం కు బ్యాంకు లో మేము లోన్ ఇవ్వలేదు. మా బ్యాంకులో అకౌంట్ వాడుకుంటున్నారని. అది టీజీఐఐసీకి బ్యాంకులో అకౌంట్ ఉంది కాబట్టి.అకౌంట్ కు సంబంధించి లావాదేవీలు జరుగుతాయి. అంతే తప్ప ఈ పెట్టుబడులకు గానీ, లోన్లకు గానీ ఐసీఐసీఐ బ్యాంకుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిందనీ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు,ఈ లెక్కన ఆయన ప్రెస్ మీట్ పెట్టడానికి ఫండమెంటలే ఫెయిల్ అయ్యిందనీ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు, ప్రతి నిత్యం ఏదో ఒక అంశంపై కేటీఆర్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఎంపీ మండిపడ్డారు,

## ఫిరాయింపుల బాగతం బిఆర్ఎస్‌దే

- ఫిరాయించిన వారికి మంత్రిపదవులు కట్టబెట్టారు
- పల్లా రాజేధ్వర రెడ్డి అనవసర వాగుడు మానాలి
- ఘాటుగా విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ,ఏప్రిల్12( వెలుతురు):** పార్టీ ఫిరాయింపులు జరిగిందు బిఆర్ఎస్ హయాంలో అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బిఆర్ఎస్ లో చేరారు.. ఈ విషయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తెలియదా.. వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా.. పార్టీ ఫిరయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ పార్టీ.. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా..అని ప్రశ్నించారు. జనగామ జిల్లా కేంద్రంలోఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ప్రజల్లో నా పలుకుబడి గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తుండు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నాడు.. ప్రస్తుతం ఈ విషయం కోర్టులో ఉంది, సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని అన్నారు. రాజీనామా కోరే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు.. డాక్టర్ కడియం కావ్య కు బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారు.. ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజినామా చేయడానికి మేము సిద్ధం.. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా.. మీ ఇద్దరి మూతులు పగిలే విధంగా భారీ మెజారితో గెలిచి చూపించాం.. నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు కాదు కదా 8పైసలు కూడా తెలీదు అంటున్నారు.. మళ్ళీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడు అంటున్నారు.. ఇంతకన్నా సిగ్గు లేని మాటలు ఏమైనా ఉంటాయా.. చెప్పడానికైనా సిగ్గు అనిపించాలి.. 800కోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచాను.. ఆ పనులకు సంబందించిన జీవోలు మీ ముందు ఉన్నాయి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. కడియం శ్రీహరి, కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టలలో 2వేల ఎకరాలను ఆక్రమించుకున్నాడు అన్నారు.. రెండు రోజులు బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించుకున్నాడు అన్నారు.. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన, నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతొ పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా.. లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలి.. దీనిపై ఆ వెధవ ఇంతవరకు స్పందించలేదు.. చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి.. నేను బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్నాడు.. ఏదైనా కుక్క కుక్కే కదా.. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చి కుక్కలను తయారు చేశాడు.. ఆ పిచ్చి కుక్కలతో సోషల్ మీడియా లో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడు.. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారు, నీకు తల్లి ఉంది.. ఎవ్వరిని వదిలి పెట్టను.. నువ్వు పెట్టించిన పోస్టులకు ముందు నా పేరు బదులు నీ పేరు పెట్టుకొని చదువుకో అప్పుడు తెలుస్తుంది.. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ దగ్గర తీసుకున్నానా.. నువ్వు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావ్.. దమ్ముంటే అభివృద్ధి లో పోటీపడదాం.. నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తా.. ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నీలాగా నేను హైదరాబాద్ లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చి పోను.. ఇప్పటికై-నా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవవని నిన్ను వదిలేస్తానంటూ కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



**సిద్దిపేట,ఏప్రిల్12( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 11 ఏళ్ల తరవాత తల్లిదండ్రుల చెంతకు తనయుడు

- పోలీసుల సహకారంతో ఇంటికిచేరిన యువకుడు



**మెదక్,ఏప్రిల్12( వెలుతురు):**
కొన్ని సందర్భాల్లో రీల్ సీన్స్ రియల్ సీన్స్ గా మారినప్పుడు ఆశ్చర్యపోవడం తప్పనిసరి అవుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. 2014లో 19 ఏళ్ళ వయసులో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఓ యువకుడు 11 ఏళ్ల తర్వాత తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేరాడు. కనిపోయించకుండా పోయిన కుమారుడు తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. 11 ఏళ్ల క్రితం కనిపోయించకుండా పోయిన కుమారుడిని మెదక్ జిల్లా పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. 2014లో 19 ఏళ్ళు ఉన్నప్పుడు ఇంజనీరింగ్ చదివేటప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు తేజసాయి. 11 ఏళ్లుగా కుమారుడి కోసం తల్లిదండ్రులు శ్రీనివాసరావు, శారద వెతుకుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 3న మెదక్ ఎస్పీని కలిసి విషయం తెలియజేశారు తేజసాయి తల్లిదండ్రులు. రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో సాయితేజ బెంగళూరులో ఉన్నట్టు- గుర్తించారు. పోలీసులు బెంగళూరు వెళ్లి సాయితేజని తీసుకువచ్చి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పజెప్పారు. బెంగళూరులో పెళ్లి చేసుకుని అక్కడే హోటల్ నడుపుకుంటూ స్థిరపడ్డాడు తేజసాయి. సొంతంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తల్లితండ్రులను వీడి బెంగళూరు వెళ్లినట్టు- తేజసాయి తెలిపాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోయి చెడు వ్యసనాలకు, చెడు మార్గాల్లో పయనించకుండా సొంతంగా వ్యాపారం ప్రారంభించి స్థిరపడ్డ తేజసాయిని పోలీసులు అభినందించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి తేజసాయి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

- అతను ప్రమాదంలోనే మరణించాడు
- ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
- వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్





**రాజమండ్రి,ఏప్రిల్12( వెలుతురు):**
పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ ఫుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య




**తిరుపతి,ఏప్రిల్12( వెలుతురు):**
జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించకోలేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



**విజయవాడ,ఏప్రిల్12( వెలుతురు):**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.



# నిడదవోలులో వైసిపికి షాక్

- జనసేన వశమైన మున్సిపాలిటీ



కాకినాడ,ఏప్రిల్12( వెలుతురు):

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ–సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ–సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ–సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ– సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

# కాళేశ్వరం అడవుల్లో మంటలు

- వంటలు చేసుకోవడంతోనే వ్యాప్తి
- వేలాది మొక్కలు మంటలకు ఆహుతి



కరీంనగర్, ఏప్రిల్12 ( వెలుతురు):

కాళేశ్వరం ప్రాంతంలో కార్చిచ్చు మంటలు అదుపుతప్పి అడవిని కబళిస్తున్న ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మండలంలోని అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నీలగిరి చెట్ల ప్లాంటేషన్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో వేలాది మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. దవానలం వ్యాప్తి కారణంగా దట్టమైన పొగ ప్రాంతమంతా కమ్మేసింది. మంటలు వ్యాపించడంతో స్థానిక గ్రామాల ప్రజలు భయంతో ఇళ్లను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలి పోతున్నారు. పలువురు స్థానికులు బకెట్లతో నీళ్లు చల్లి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో వాటిని అదుపు చేయడం కష్టతరంగా మారింది. అగ్ని ప్రమాదానికి కారణంగా పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతోందని వనవిభాగ అధికారులు పేర్కొంటున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కాళేశ్వర ఆలయానికి వచ్చిన కొంతమంది భక్తులు వంటలకోసం మంటలు వేసి, అవి పూర్తిగా ఆర్పకుండా వెళ్లిపోయినట్లుగా అనుమానిస్తున్నారు. దీంతో మంటలు పొలిమేరలోని చెట్లకు వ్యాపించి భారీ కార్చిచ్చుగా మారినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అటవీ శాఖపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో తరచూ వనప్రాంతాల్లో మంటలు చెలరేగుతున్నా, అధికారులు సకాలంలో స్పందించడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవులను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటు–వంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు హితవులు సూచిస్తున్నారు.

# ఎయిర్ పోర్ట్ టూ ఫోర్త్ సిటీ

- మెట్రో కనెక్టవిటీ అడుగులు

హైదరాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):



హైదరాబాద్ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రేవంత్ రెడ్డి సర్కార్ మెట్రో రైలు సేవలను మరింత విస్తరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు మెట్రో సేవలను 40 కిలోమీటర్ల మేర విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కొత్త మెట్రో మార్గానికి సంబంధించిన డీపీఆర్‌ను తక్షణమే సిద్ధం చేసి, కేంద్రానికి పంపాలని సూచించారు.ఫ్యూచర్ సిటీ దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతుండగా.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విస్తరణ బాధ్యతను హెచ్ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ సంయుక్తంగా చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 24,269 కోట్ల అంచనాతో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించింది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి భాగస్వామ్య పద్ధతిలో చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారుకేవలం మెట్రోనే కాదు, రీజినల్ రింగ్ రోడ్, జాతీయ రహదారుల అభివృద్ధి పైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్–విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే.. హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్ వరకు, మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎన్‌హైచ్ఏఐకి పంపించాలని సూచించారు. భూ సేకరణలో ఏర్పడుతున్న సమస్యలపై సీఎం ఆరా తీశారు. పంటలు ఉన్న భూముల విషయంలో నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని అధికారులు తెలియజేశారు.ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# బెంగాల్లో వక్ఫ్ చట్టంఅమలు కాదు

- నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి
- అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి

కోల్‌కతా, ఏప్రిల్12 ( వెలుతురు):




వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు– చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్12 ( వెలుతురు):





రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెస్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# అసలు ఎన్ని ఎకరాలు.. మిగిలిన సంగతేంటీ...

హైదరాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):



కంచె గచ్చిబౌలి భూములు. కాదు కాదు హెచ్ సీయూ భూములు. ఆ 400 ఎకరాలపై ఎవరి వాదన వారిదే. ఇన్నాళ్లూ తమ ఆధీనంలోనే ఉన్నాయి కాబట్టి ఆ భూమి తమదే అనేది సెంట్రల్ యూనివర్సిటీ మాట. లీగల్‌గా ఆ ల్యాండ్ గవర్నమెంట్‌దేనని సర్కారు వాదన. ఇంతకీ ఆ భూమి ఎవరిది? హెచ్ సీయూకి అసలు ఎంత స్థలం ఉంది? మొదట్లో ఎంత ఉండేది? ఇప్పుడు ఎంత మిగిలింది? ఇన్నేళ్లలో ఎన్ని వేల ఎకరాలు చేతులు మారాయి? ఈ 400 ఎకరాల కోసమే ఎందుకింత గొడవ జరుగుతోంది? ఈ ప్రశ్నలన్నిటికీ లెక్కలు బయటకు వచ్చాయి. ఆ నిజాలు చాలా చేదుగా ఉన్నాయి. సుమారు 2వేల 700 ఎకరాలతో మొదలైన సెంట్రల్ యూనివర్సిటీ.. 50 ఏళ్లు గడిచే సరికి కేవలం 484 ఎకరాలకే పరిమితమైంది. అంటే సుమారు 2వేల ఎకరాల భూమి HCU నుంచి వేరు వేరు సంస్థలకు బదలాయించారంటే నమ్మాల్సిందే.1975లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఏర్పాటైన నాడు.. 2324.05 ఎకరాల భూమిని కేటాయించారు. చాలాకాలం తర్వాత 2004లో మరో 397.16 ఎకరాలు అదనంగా ఇచ్చారు. ఈ మధ్యలో అనేక మలుపులు, ట్విస్టులు కూడా ఉన్నాయి. మొత్తం ల్యాండ్‌లో 105 ఎకరాల్లో చెరువులు, కుంటలు ఉన్నాయి. మరో 400 ఎకరాల భూమి రాళ్లమయం. 255 ఎకరాలు పచ్చని చెట్లతో గ్రీన్ బఫర్ ఏరియాగా ఉంది. 200 ఎకరాల గుండా హైటెన్షన్ కరెంట్ వైర్లు వెళ్తున్నాయి. ఇక, రోడ్లు, నడకదారులకు ఇంకో 65 ఎకరాలు పోయింది. ఈ లెక్కన.. ఎలాంటి నిర్మాణాలు లేకుండా మిగిలిన భూమి విస్తీర్ణం.. 1025 ఎకరాలు.ఈ హెచ్ సీయూ భూముల నుంచి వివిధ సందర్భాల్లో.. వివిధ ప్రభుత్వాల హయాంలో.. వివిధ సంస్థలకు స్థలాలు ధారాదత్తం చేశారు. స్థానిక MRO ఆఫీస్ కోసం 5 ఎకరాలు ఇచ్చారు. ట్రిబుల్ ఐటీ కోసం 62 ఎకరాలు కేటాయించారు. SAAP నేషనల్ గేమ్స్ కోసం 108 ఎకరాలు కట్టబెట్టారు. SAAP మిలటరీ గేమ్స్ కోసం మరో 13 ఎకరాలు, SAAP హాకీ స్టేడియం కోసం ఇంకో 14 ఎకరాలు ఇచ్చేశారు. జవహార్ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల భూమిని, సీఆర్ రావ్ ఇన్‌స్టిట్యూషన్‌కు 5 ఎకరాలు, ఏపీట్రాన్స్‌కోకు 5 ఎకరాలు, ఏపీఎస్ఆర్టీసీకి సుమారు 10 ఎకరాలు, ఏపీఎన్జీవోస్ ఇళ్ల స్థలాల కోసం మరో 134 ఎకరాలు.. NIAB సంస్థకు 100 ఎకరాలు.. ఇలా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు హెచ్ సీయూ భూములను భారీగానే కట్టబెట్టారు. అదే కోవలో.. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ప్రైవేట్ సంస్థకు సైతం 400 ఎకరాల స్థలం అప్పగించారు. ఈ భూమి పైనే ప్రస్తుతం గొడవ జరుగుతోంది. ఇలా 1975 నుంచి 2025 వరకు మొత్తంగా 1212.13 ఎకరాల యూనివర్సిటీ భూమిని వేరు వేరు యాజమాన్యాలకు బదిలీ చేశారు.ఇలా అచ్చంగా హెచ్ సీయూ కు కేటాయించిన మొత్తం భూమి 2721.21 ఎకరాలు. ఇందులో చెరువులు, రాళ్లు, వైర్లు, రోడ్లు కోసం మినహాయించిన భూమి 1025 ఎకరాలు. వివిధ సంస్థలకు కేటాయించిన ల్యాండ్ మరో 1212.13 ఎకరాలు. ఇదంతా తీసేస్తే.. ఈ రోజుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర ప్రస్తుతం మిగిలి ఉన్న భూమి.. కేవలం 484.04 ఎకరాలు మాత్రమే. ఇదీ లెక్క.

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం

● మాజీ చైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం



**కడప, ఏప్రిల్12 ( వెలుతురు):**
టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ– సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీ–టీ–డీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు–కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీ–టీ–డీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు–ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు..

# కరీంనగర్ కాంగ్రెస్ లో గందరగోళం



**కరీంనగర్, ఏప్రిల్12 ( వెలుతురు):**
కరీంనగర్ కాంగ్రెస్ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ వర్సెస్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మధ్య కోల్డ్ వార్‌తో క్యాడర్లో గందరగోళం నెలకొందట. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచే ఇద్దరి మధ్య గ్యాప్ ఓపెన్ సీక్రెటే అని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌దే పెత్తనం అన్న టాక్ ఎప్పటినుంచో ఉంది. ఐతే గత అసెంబ్లీ ఎన్నికల్లో పొలిటికల్ ఈక్వేషన్స్‌లో భాగంగా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి గెలుపొందారు.కరీంనగర్లో బీఆర్ఎస్ జెండా ఎగిరింది.. ఐనా కరీంనగర్ కేంద్రంగా మంత్రి పొన్నం పాలిటిక్స్ నడిపిస్తున్నారు.. మరోవైపు సుడా చైర్మన్‌గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్‌లో పట్టు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు.. ఇదే లోకల్‌గా ఆధిపత్యపోరుకు దారితీసిందనే టాక్ వినిపిస్తోంది.. అంతేకాదు నరేందర్‌రెడ్డికి సుడా చైర్మన్ పదవి దక్కకుండా పొన్నం ప్రయత్నించాడని, మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో సుడా చైర్మన్ సీట్లో కూర్చున్నారనేది లోకల్ సర్కిల్స్‌లో వినిపించే చర్చ..కరీంనగర్‌లో మంచి పట్టున్న మంత్రి పొన్నంకు పార్టీ అధిష్టానం నుంచి కూడా సపోర్ట్ ఉంది.. ఐతే 2023లో అధికారంలోకి వచ్చిన తరువాత సుడా చైర్మన్ విషయంలో తన మాట నెగ్గించుకున్నారు మంత్రి శ్రీధర్‌బాబు.. అలా ఆ సీటులోకి వచ్చి కూర్చున్న నరేందర్ రెడ్డి తన పట్టు పెంచుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఇక్కడే మంత్రి పొన్నంతో ఆయనకు ఆధిపత్య పోరు మొదలైందని తెలుస్తోంది.. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సన్న బియ్యం పంపిణి కార్యక్రమం చేపడితే..అదే సమయంలో ముఖ్యమైన ప్రెస్ మీట్ అంటూ కబురు పంపారట సుడా చైర్మన్.. ఇలా ఇద్దరూ ఒకే సమయంలో మీడియా సమావేశాలు నిర్వహించడం, ఒకరి కార్యక్రమాలకు మరొకరు హజరుకాకపోవడంతో క్యాడర్‌లో అయోమయం మొదలైందనేది లోకల్ న్యూస్..ప్రస్తుతం ఎమ్మెల్యేగా పొన్నం హుస్నాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండడం, మంత్రిగా పర్యటనలు సాగిస్తున్న క్రమంలో.. ఏదైనా సమస్య వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో క్యాడర్‌కు నరేందర్ రెడ్డే దిక్కవుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో సుడా చైర్మన్ ను కాదనే పరిస్థితి అక్కడ లేదట..అలా అని పొన్నం ప్రభాకర్ ను దూరం పెట్టుకోలేమని వారు అంటున్నారట. అయితే క్యాడర్ నే కాదు.అధికార యంత్రంగాన్ని సైతం తన గ్రిప్ లో పెట్టుకోవాలని సుడా చైర్మన్ చూస్తుంటే.. మంత్రి హోదాలో పొన్నం తన మాట చెల్లు బాటయ్యేలా ఆదేశాలిస్తున్నారట. ఇలా ఇద్దరి మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరుతో కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉందట అధికారులు, క్యాడర్ పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు బీఆర్ఎస్, బీజేపీలకు అనుకూలంగా మారుతున్నాయట. మరి రాబోయే రోజుల్లో వీరిద్ధరి మధ్య ఆధిపత్య పోరు ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

# సర్వంగ సుందరంగా తాడ్ బన్ హనుమాన్ ఆలయం

**సికింద్రాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):**
హనుమాన్ జయంతి పురస్కరించుకొని తాడ్ బండ్ హనుమాన్ దేవాలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రత్యేక పూజలు అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణాలతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఆంజనేయ స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగుతుంది. ఆలయ పరిసర ప్రాంతాలలో రామలక్ష్మణుల సమేత హనుమంతుడి విశేష అలంకరణ తో పాటు విద్యుత్ దీపాల వెలుగులు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. రకరకాల సెట్టింగులతో కూడిన విద్యుత్ దీపాల కాంతులతో తాడ్బండ్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మెరిసిపోతోంది.. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ అధికారి అంబుజ ఆధ్వర్యంలో అన్ని విధాలా వసతులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు తో పాటు స్వామివారి దర్శనం కలిగే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారు.

# ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు

**హైదరాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):**
ప్రజలు మార్పు కోరుకుంటేనే అధికారంలోకి వస్తామని మాత్రమే బీఆర్ఎస్ నేత కేసీఆర్ బలంగా నమ్ముతున్నట్లుంది. అందుకే దాదాపు పదిహేడు నెలల నుంచి ఆయన ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. జనంలోకి పెద్దగా వచ్చేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంతగా తిరిగినా, ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు తనను విశ్వసించలేదన్న భావనతో కేసీఆర్ ఉన్నారనిపిస్తుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కసీటును కూడా గెలుచుకోలేకపోయామని భావించిన కేసీఆర్ జనంలోకి రావడం తొందరపడినట్లే అవుతుందని ఫిక్స్ అయిపోతున్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆయన ఫాం హౌస్ ను వదిలి బయటకు రావడం లేదు.ఏదైనా పని ఉంటే నేతలను మాత్రమే తన వద్దకు రప్పించుకుంటున్నారు కానీ ఆయన కనీసం హైదరాబాద్ కు కూడా రావడం లేదు. ఏదైనా మెడికల్ చెకప్ లకు మాత్రమే అప్పుడప్పుడు హైదరాబాద్ కు వచ్చి వెళుతున్నారు తప్పించి ఫాం హౌస్ లో ఉంటూ వ్యవసాయ పనుల్లోనే నిమగ్నమయ్యారు. అందులోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ వీలు చిక్కినప్పుడల్లా ఫాం హౌస్ కి వెళ్లి గడిపి వచ్చే వారు. అలాంటిది పార్టీ 2023 ఎన్నికలలో ఓటమి తర్వాత ఇక తెలంగాణలో సమస్యల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో నల్లగొండ జిల్లాకు వచ్చి రైతుల సమస్యలపై గళం విప్పి వెళ్లడం మినహాయించి



పెద్దగా ఆయన బయటకు వచ్చింది లేదుఇక అసెంబ్లీ సమావేశాలకు కూడా ఆయన రావడం మానుకున్నారు. హాజరు వేయించుకోవాలని గవర్నర్ ప్రసంగం రోజు తప్పించి మిగిలిన రోజులు మళ్లీ షరా మామూలే. అసెంబ్లీలోనూ కేటీఆర్, హరీశ్ రావులు మాత్రమే బీఆర్ఎస్ తరుపున మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలను లేవనెత్తుతున్నారు. కేసీఆర్ మాత్రం ప్రజలు తన విలువ తెలుసుకోవాలని భావిస్తున్నట్లుంది. తాను ఉన్నప్పుడు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిందీ ప్రజలు గుర్తుకు తెచ్చుకుని మరీ వారి మనసుల్లో మార్పు రావాలని, మనం ఎంతగా విమర్శలు చేసినా అవి గాలికి పోతాయి తప్పించి ప్రజలు పట్టించుకోరని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే సుదీర్ఘకాలం పార్టీ ఇన్నర్ మీటింగ్ లు తప్ప బయటకు మాత్రం కేసీఆర్ రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులే తనకు మళ్లీ అధికారాన్ని తెచ్చిపెడతాయని కేసీఆర్ భావిస్తున్నారు. అంతే తప్ప మనం గొంతు చించుకుని, ఎండనకా, వాననకా జనంలో తిరిగినా ఫలితం ఉండదని ఆయన తన అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. తాము ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలు ఓటేశారని, తిరిగి అదే ప్రజలు తనను గెలిపించి తీరతారన్న నమ్మకంతో గులాబీ బాస్ ఉన్నారు. ఇప్పటి నుంచేవ్యయ ప్రయాసలకోర్చి జనంలోకి వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ ను చేయాల్సిన తప్పులన్నీ చేయించేంత వరకూ వేచి ఉండటమే మంచిదని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ నెలలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు హాజరై తిరిగి ఫామ్ హౌస్ కే పరిమితం కానున్నారు.

# 10 లక్షలు... గులాబీ ప్లాన్

**వరంగల్, ఏప్రిల్12 ( వెలుతురు):**
ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10లక్షలు. అంతకు మించి అయినా పర్వాలేదు గాని లెక్క మాత్రం తక్కువ కాకూడదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు ఫిక్స్ చేసిన టార్గెట్ ఇది. ఈ నెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు 10 లక్షల జన సమీకరణ చేయాలని గులాబీ బాస్ ఆదేశించారంట. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వరంగల్ కు 10 లక్షల మంది జనాన్ని తరలించగలమా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట గులాబీ పార్టీ నేతలు.గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాలకు సిద్దమవుతోంది. పార్టీ 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది.. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో జిల్లాల వారిగా నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో లీడర్లకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ 10 లక్షల మందితో రజతోత్సవ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఆర్డర్ పాస్ చేశారంట.అధికారంలో లేకపోయినా భారీ జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభను నిర్వహించి పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని చెప్పారంట కేసీఆర్. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జిల్లా పర్యటనలు చేసి మరీ ఓరుగల్లు సభకు సన్నాహాలు చేస్తున్నారు.. మరోవైపు హరీష్ రావు, కవిత సైతం సైతం రంగంలోకి దిగారు.ఇంతవరకు బాగానే ఉన్నా.. వరంగల్ సభకు జన సమీకరణపైనే పార్టీ వర్గాల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయట. ఒక్కో నియోజకవర్గం నుంచి 10వేల మంది జనాన్ని తరలించేలా ప్లాన్ చేస్తున్నారట. అయితే కనీసం 3వేల నుంచి 5వేల మందిని తరలించడం కూడా కష్టమేననే టాక్ వినిపిస్తోందట. అలా ఒక్కో నియోజకవర్గం నుంచి 5వేల మందిని తరలించినా 100 నియోజకవర్గాలకు 5 లక్షల మందే అవుతారు. కానీ కేసీఆర్ టార్గెట్ ఫిక్స్ చేసింది 10 లక్షల జనసమీకరణ కోసం.మరి అంత మందిని వరంగల్ సభకు ఎలా తరలించాలనేది అర్థంకాక తలలు పట్టుకుంటున్నారంట గులాబీ పార్టీ నేతలు. అందులోనూ మెజార్టీ ఎమ్మెల్యేలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నారని..హైదరాబాద్ నుంచి జనాన్ని తరలించడం సాధ్యం కాదని సిటీ ఎమ్మెల్యేలు ఇంటర్నల్ గా చెబుతున్నారట. అసలే సమ్మర్ సీజన్ కావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం జనాన్ని తరలించడం అంత ఈజీ కాదని అంటున్నారంట. ఐతే ఏ గ్రామం నుంచి ఎంత మంది




వస్తారో ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుని,..వచ్చే వాళ్లు చేజారిపోకుండా సభకు తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట గులాబీ లీడర్లు.10 లక్షల మందితో వరంగల్ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని టార్గెట్ ఫిక్స్ చేసిన కేసీఆర్.. జనసమీకరణ బట్టే నియోజకవర్గాల్లో నాయకుల సత్తా ఏంటో తెలుస్తుందని చెప్తున్నారంట. రాబోయే రోజుల్లో పార్టీ పదవులు, ఎన్నికల్లో టిక్కెట్లు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల వంటి వాటిని పరిగణలోకి తీసుకుంటామని పరోక్షంగా స్పష్టం చేస్తున్నారని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలించి తమ సత్తా చాటుకోవాలని నేతలు ప్రయత్నిస్తున్నారంట. మరి గులాబీ బాస్ కేసీఆర్ ఇచ్చిన టార్గెట్ ను పార్టీ నేతలు రీచ్ అవుతారా లేదా అన్నది తెలియాలంటే ఈనెల 27 వరకు ఆగాల్సిందే.

**నిర్ణయం చెప్పండి**

వరంగల్ జిల్లా హనుమకొండలో బీఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన రజతోత్సవ సభపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిపి కోర్టు.. ప్రతివాదులకు కీలక ఆదేశాలు ఇచ్చింది.ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయించింది. భారీ ఎత్తున సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు సభ నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని వరంగల్ పోలీసులను బీఆర్ఎస్ ఆశ్రయించింది. అయితే, అందుకు పోలీసుల నుంచి అనుమతి రాకపోవటంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈ ఇవాళ కోర్టులో విచారణ జరిగింది. సభకోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్ ను అనుమతించక పోవటం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటం వల్లనే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈనెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కోర్టు ఈనెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఓఆర్ఆర్ పరిధిలో చెరువుల లెక్కలు తీస్తున్న హైడ్రా




**హైదరాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):**
ఓఆర్ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది. ఎక్కడ చెరువు ఉంది.. ఆ చెరువు విస్తీర్ణం ఎంత, కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది.ఈ క్రమంలో ఎన్ ఆర్ ఎస్ సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ , ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ ఆర్ ఎస్ సీతో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు.చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరుగాంచుతుందని అన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి ఎన్ఆర్ఎస్సీ సాంకేతిక మద్దతును హైడ్రా బృందానికి అందిస్తుంది.భువన్ పోర్టల్‌లో ఉన్న టీసీయూఆర్ పరిధిలో విపత్తు నిర్వహణ, నీటి వనరుల రక్షణకు సంబంధితంగా ఉండే అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ - 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా టీసీయూఆర్ ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి. హై–రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ఆర్ఎస్సీ ద్వారా హైడ్రాకు అందుతాయి. ఉపగ్రహం / వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, ఆస్తి నిర్వహణ / పర్యవేక్షణ కు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ఆర్ఎస్సీ నుంచి అందుతుంది.ఎన్ఆర్ఎస్సీకి చెందిన నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ (ఎన్డీఈఎం) వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ ఏరో–స్పేస్ ఆధారిత విపత్తు డేటాను ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతంతో పాటు జీహెచ్ఎంసీ చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ఆర్ఎస్సీ – హైడ్రా సంయుక్తంగా కృషి చేయనున్నాయి.

https://epaper.velthuru.com
ఆదివారం 13 ఏప్రిల్ 2025




cinema

# కర్మన్ ఘాట్ ఆలయంలో రామరామ పాట విడుదల





మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు– చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.




## ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పును రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.




## జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది.

మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ– ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.







# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

### 2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు



తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు– ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా, జక్కన్న సినిమాలు ఎన్నిసార్లు రిలీజ్ డేట్‌లు మార్చుకుంటాయనేది మనకి తెలియంది కాదని వాపోతున్నారు.

## 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం




టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.

## నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

### అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుశ్రత్



బాలీవుడ్ హీరోయిన్ నుశ్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుశ్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు–కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.

## మోహన్ లాల్ సరసన శోభన



ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

## దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

- రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక




**న్యూఢిల్లీ, ఏప్రిల్12 ( వెలుతురు):**
దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు-గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ- టె-ర్రరిజం స్క్వాడ్ (ఏటీ-ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## పోలీసుల అదుపులో బట్టల దొంగలు

**రంగారెడ్డి, ఏప్రిల్12 ( వెలుతురు):**
వస్త్ర దుకాణాలలో దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి శ్రీనివాస్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాకు చెందిన కనుమూరి వెంకటేశ్వరరావు, కట్ట యశోద, కంప రమణ, దేవరకొండ సుభాషిణి, సదుపాటి తిరుపతమ్మ, సదుపాటి వెంకటేశ్వరమ్మ, ఉసురుగంటి వెంకటేశ్వర్లు ఓ ముఠాగా ఏర్పడి వస్త్ర దుకాణాలను లక్ష్యంగా చేసుకొని వాటిల్లో దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ ఏడుగురు గ్రూపులుగా విడిపోయి వస్త్ర దుకాణంలోకి ప్రవేశించి అక్కడ ఉన్న సిబ్బందితో మాటామంతి కలుపుతూ వారిని దృష్టి మరల్చి విలువైన పట్టు చీరలను అపహరించి షాపు నుండి ఏమీ కొనకుండా వెళ్లిపోయేవారు. ఈ విధంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలోని ఓ వస్త్ర దుకాణంలోకి ప్రవేశించి దృష్టి మరచి 14 విలువైన చీరలను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి ఈరోజు రిమాండ్ కు తరలించారు. వారి నుండి రెండు లక్షల రూపాయల విలువైన 13 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ ముఠా కేవలం హైదరాబాద్ తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో సైతం చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

## ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

### వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు

**బాపట్ల, ఏప్రిల్12 ( వెలుతురు):**
ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు.. అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ-సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు- పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

- కెటిఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్

**విజయవాడ, ఏప్రిల్12 ( వెలుతురు):**



సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు.

## తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్12 ( వెలుతురు):**
నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు-భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## నల్లగొండ పట్టణంలో వ్యక్తి దారుణ హత్య



**నల్లగొండ, ఏప్రిల్12 ( వెలుతురు):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.

## అమోనియా లీక్... పలువురుకార్మికులకు అస్వస్థత

**నెల్లూరు, ఏప్రిల్12 ( వెలుతురు):**
జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటాహుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com